క్లుప్తంగా

వాలీబాల్ విజేతలకు బహుమతుల ప్రదానం



బహుమతులు, క్రీడాదుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీటీసీ దరావత్ శౌరీనాయక్

మఠంపల్లి : మండలంలోని భీల్యానాయక్‌తండాలో స్థానిక యూత్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల విజేతలకు ఎంపీటీసీ దరావత్ శౌరీనాయక్ సోమవారం బహుమతులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఆయన భార్య మీరాలమ్మ జ్ఞాపకార్థం యూత్ సభ్యులకు క్రీడా దుస్తులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుమూల తండాలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడాకారులు మరింత ఉత్సాహంగా క్రీడా పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మండల వైస్ చైర్మన్ బానోతు బాబునాయక్, మాజీ వార్డు సభ్యులు భోజ్యా, బీలా, యూత్ సభ్యులు నాగరాజు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న మోహన్‌రెడ్డి

మునగాల : మండలంలోని ముకుందాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో సోమవారం కోదాడ ఎమ్మెల్యే పద్మావతి జన్మదినం సందర్భంగా గణపవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కేతిరెడ్డి మోహన్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గంధం జానకమ్మ, సామాజిక కార్యకర్త గంధం సైదులు వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, సిబ్బంది జ్యోతి, దాతలు పాల్గొన్నారు.

బీసీల రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి



మాట్లాడుతున్న ధనుంజయనాయుడు

మఠంపల్లి : బీసీల రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు. సోమవారం మఠంపల్లి మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. జనాభాలో 12 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీల రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత ఉందని.. కానీ జనాభాలో 56 శాతం ఉన్న బీసీల రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత లేదన్నారు. కేవలం బీసీల మధ్య ఐక్యత లేకపోవడం మూలంగానే ఈ పరిస్థితి దాపురించిందన్నారు. బీసీలంతా ఐక్యతగా ఉండి బీసీల రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి అమరారపు పున్నయ్య,వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు రావులసత్యం,ఏఐటీయూ జిల్లా నాయకుడు ఊదరవెంకన్న తదితరులున్నారు.

మాజీ సర్పంచ్ సత్యనారాయణ మృతి



సత్యనారాయణ (ఫైల్)

గరిడేపల్లి : మండల పరిధిలోని పొనుగోడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకుడు బిల్ల సత్యనారాయణ (52) సోమవారం మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతి పట్ల మండలంలోని వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలువురు మండల అధికారులు సంతాపం తెలిపారు.

కేసీఆర్‌తోనే పండుగలకు గుర్తింపు

సూర్యాపేట : తెలంగాణ రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్‌తోనే పండుగలకు గుర్తింపు లభించిందని, ఈ గుర్తింపును ఇలాగే కొనసాగించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అన్నారు. సోమవారం బక్రీద్ సందర్భంగా సోమవారం జనగామ క్రాస్ రోడ్డులోని బాషానాయక్‌తండా ఈద్గాలో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొని మాట్లాడారు. ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిశోర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ జీడి భిక్షం, ఎస్‌కె. రఫీ, జలీల్, సయ్యద్ సలీం, జానిబాయ్ తదితరులు పాల్గొన్నారు.

అస్తవ్యస్తంగా డ్రైయినేజీ వ్యవస్థ



పోలేనిగూడెంలో పంట కాలువలో నిర్మించిన డ్రైయినేజీ



వీధుల్లో నిలిచిన వర్షపు నీరు

- మురుగు కాలువలు లేక వీధుల్లో నిలుస్తున్న వర్షపు నీరు
- నిబంధనలకు విరుద్ధంగా పంట కాలువలో డ్రైయినేజీ నిర్మాణం
- పట్టించుకోని అధికార యంత్రాంగం

చిలుకూరు : గ్రామాల్లో అవసరం ఉన్న చోట ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి పనులు చేపడతారు. కానీ చిలుకూరు మండలంలోని పోలేనిగూడెం గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా పంట కాలువలో డ్రైయినేజీ నిర్మించడం విమర్శలకు తావిస్తోంది. అయితే పోలేనిగూడెం గ్రామ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల వద్ద డ్రైయినేజీ నిర్మాణానికి సుమారు రూ.15 లక్షలు మంజూరయ్యాయి. ఆ నిధులతో కాంట్రాక్టర్ డ్రైయినేజీ నిర్మించారు. ఇంత వరకు బాగానే ఉంది. కానీ మిగిలిన నిధులలో రూ. 2 లక్షలతో సుమారు 30 మీటర్ల మేర దగ్గరలో గల పంట పొలాల్లో నిబంధనలకు విరుద్ధంగా వారం రోజుల క్రితం డ్రైయినేజీ నిర్మించారు. ఈ విషయం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది.

వీధుల్లో నిలుస్తున్న వర్షపునీరు

పోలేనిగూడెంలోని ఎస్సీ కాలనీ వీధుల్లో సక్రమంగా డ్రైయినేజీలు లేక వర్షం వచ్చినప్పుడు నీళ్లు వీధుల్లో నిలుస్తున్నాయి. ఈవిషయాన్ని అధికారులకు, ప్రజాప్రతినిధులకు అనేకసార్లు తెలియజేసినా వారు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధులు మంజూరైనప్పటికీ అవసరం ఉన్న చోట డ్రైయినేజీ నిర్మించకుండా పొలాల్లో నిర్మించడం ఏంటని గ్రామస్తులు వాపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పంటకాలువలో డ్రైయినేజీ నిర్మించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని, సంబంధిత పనుల బిల్లులు మంజూరు చేయకుండా నిలిపివేయాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం



ఎస్సీ కాలనీలో అవసరం ఉన్న చోట డ్రైయినేజీ నిర్మించకుండా పంట కాలువలో నిర్మించారు. ఎస్సీ కాలనీలో డ్రైయినేజీ లేక నీళ్లు వీధుల్లో నిలిచిపోయి నడవలేని పరిస్థితి ఏర్పడింది. అనవసరమైన చోట డ్రైయినేజీ నిర్మించి ప్రజాధనం వృథా చేశారు. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం.

– మహేశ్వరపు రాఘవేంద్ర, పోలేనిగూడెం

హామీలు యథాతథంగా అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

హుజూర్‌నగర్ : ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను యథాతథంగా అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ, రైతుబంధు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త నిబంధన తీసుకొచ్చి రైతులను గందరగోళానికి గురి చేయవద్దని కోరారు. ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపజేయాల్సిందేనని పేర్కొన్నారు. రేషన్ కార్డ్ నిబంధన తీసుకురావడంతో ప్రభుత్వం పట్ల రైతులకు విశ్వసనీయత, గౌరవం సన్నగిల్లుతుందన్నారు. రైతు రుణమాఫీ సీలింగ్ విషయంలో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రైతుల హక్కులను కాపాడుతూనే కౌలు రైతులకు న్యాయం చేయాలని సూచించారు. కౌలు రైతుల ప్రయోజనాల కోసం ఇన్‌పుట్ సబ్సిడీ, తక్కువ ధరకు ఎరువులు అందిస్తూ ధాన్యానికి గిట్టుబాటు ధరను కల్పించడం వల్ల వారికి న్యాయం చేయవచ్చని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు, జర్నలిస్ట్ యలక సైదులు మృతదేహాన్ని ఆయన సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లేశ్వరి, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, దొంతగాని సత్యనారాయణ, జి రామాంజి, యల్లావుల రమేష్, జక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు అందజేత

మిర్యాలగూడ టౌన్ : అడవిదేవులపల్లి మండలం జిలకరకుంటతండా గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త రమావత్ రూప్లా ప్రమాదవశాత్తు తేలు కాటుకు గురై మృతి చెందాడు. రూప్లాకు బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నందున పార్టీ ప్రమాద బీమా మంజూరైంది. సోమవారం ఆ చెక్కును మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, శాసనమండలి చైర్మన్‌తో కలిసి ఆ మృతుడి కటుంబ సభ్యులకు అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రమాదవ శాత్తు పార్టీ కార్యకర్త మృతి చెందితే ఆ కుటుంబానికి పార్టీ అన్నీ విధాలుగా అండగా ఉంటుందన్నారు. మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నల్లగొండ జిల్లా రైతు బంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దామరచర్ల జెడ్పీటీసీ అంగోతు లలిత హాతీరాంనాయక్, అడవిదేవులపల్లి ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్, పకీరానాయక్, తదితరులున్నారు.

సైదులుగౌడ్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు



సైదులు మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సీనియర్ రిపోర్టర్ యలక సైదులుగౌడ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ అన్నారు. సోమవారం సైదులు గుండెపోటుతో మరణించారు. ఆయన మృతదేహంపై పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సైదులు మృతి పట్ల టీయూడబ్ల్యూజే ప్రతినిధులు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు, బంధువులు సంతాపం తెలిపారు.

మంత్రి ఉత్తమ్ సంతాపం

యలక సైదులుగౌడ్ మృతి పట్ల రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. ప్రియ మిత్రుడు, సీనియర్ జర్నలిస్ట్, అన్యాయాలు, అక్రమాలపై పోరాటం చేసే సైదులుగౌడ్ అకాల మరణం తనను ఎంతో బాధకు గురి చేసిందని తెలిపారు. సైదులు మృతి కాంగ్రెస్ పార్టీకి, సమాజానికి కూడా నష్టంగానే భావిస్తున్నానని తెలిపారు. వారి కుటుంబానికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఉత్తమ్ పేర్కొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు



కోదాడరూరల్ : ప్రభుత్వ వైద్యశాలలో బాలింతలకు పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కోదాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కోదాడరూరల్ : కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి జన్మదిన వేడుకలను కోదాడ పట్టణం, మండల పరిధిలోని గ్రామాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలోని బాలింతలు, గర్భిణులు, రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. గుడిబండ, కూచిపూడి, తొగర్రాయి గ్రామాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గణపవరంలో పులిహోర పంచారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ మండలపు కృష్ణకుమారిశేషు, కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, నాయకులు ఇర్ల సీతారాంరెడ్డి, రేపూరి వెంకటాచారి, అమరనాయిని వెంకటేశ్వరరావు, తొండపు సతీష్, నంబూరి సూర్యం, శెట్టి విజయ్‌భాస్కర్, వేనేపల్లి నర్సింహారావు, కుక్కడపు నాగరాజు, పూర్ణ, రామకృష్ణ, నాగిరెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

కోదాడ : కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి జన్మదిన వేడుకలను పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.



కోదాడరూరల్ : గుడిబండలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మున్సిపల్ కార్యాలయం, 29వ వార్డు, బాప్టిస్ట్ చర్చి, ప్రభుత్వ వైద్యశాలలో ఆ పార్టీ నాయకులు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల, పీసీసీ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వంగవీటి రామారావు, కందుల కోటేశ్వరరావు, ఏర్నేని బాబు, పార సీతయ్య, దేవమణి, బాగ్దాద్, చందు నాగేశ్వరరావు, వంటిపులి శ్రీను, యేసయ్య తదితరులు ఉన్నారు.

నడిగూడెం : కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి జన్మదిన వేడుకలను సోమవారం నడిగూడెం మండల పరిషత్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు

చిలుకూరు : కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం చిలుకూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలుకూరు కాలువ ఒడ్డున గల అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు.

మోతె : మండలంలోని సిరికొండతో పాటు పలు గ్రామాల్లోల కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి జన్మదిన వేడుకలను సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి, సీనియర్ నాయకులు సామ చిన వెంకటరెడ్డి, సామ రాంరెడ్డి, ముదిరెడ్డి మధుసుదన్, నిమ్మరబోయిన లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గీతామందిర్ బ్రహ్మోత్సవాలు



స్వామివారికి చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని గీతామందిర్(గోవింద క్షేత్రం) శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. సోమవారం మహాపూర్ణాహుతి, చక్ర స్నానం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహాపూర్ణాహుతి, చక్రస్నానం మహోత్సవంకు పట్టణ పరిసరాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. చివరి రోజు బ్రహ్మోత్సవాలు కావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అనంతరం యాగశాల చుట్టూ భక్తులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు బండారు కుశలయ్య మాట్లాడుతూ ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన వారికి, భక్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

దేశ అభివృద్ధికి ప్రత్యేక ప్రార్థనలు

భానుపురి : దేశ అభివృద్ధి కోసం సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని బీబీగూడెంలో సోమవారం క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దుర్గం ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. భారతదేశం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ ప్రధాన కార్యదర్శి ధరావత్ లాకునాయక్, పట్టణ అధ్యక్షుడు గాబ్రియేల్, నియోజకవర్గ అధ్యక్షుడు జలగం జేమ్స్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ జాన్‌పాల్, కోశాధికారి స్వర్గన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు



కోదాడరూరల్ : కోదాడలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



నడిగూడెంలోని ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

కోదాడరూరల్ : కోదాడ పట్టణం, మండల పరిధిలోని గ్రామాల్లో బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లింలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని సాలార్జంగ్‌పేట, ఆయా గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలు పార్టీల నాయకులు, స్నేహితులు వారిని ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాల్లో పెద్ద మసీద్ ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాదర్ రషాదీ, మతపెద్ద మౌలానా మహ్మద్ అమ్‌హద్‌నద్వీ, ముస్లింల నాయకులు తదితరులు ఉన్నారు.

నేరేడుచర్ల : మండలంలో బక్రీద్ పండుగను ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాజకీయ పార్టీల నాయకులు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కౌన్సిలర్లు బాషా, నాగయ్య, నాయకులు తాళ్ల సురేష్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, సైదులు, జితేందర్, ఇంతియాజ్, బాషా, జానీ, ఇబ్రహీం, ఖాదర్ తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలో బక్రీద్ పండుగను ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజ్ చేశారు. ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కార్యక్రమంలో మత పెద్దలు ముఫ్తీ మహమ్మద్ గౌసుద్దీన్, మజీద్ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

చింతలపాలెం మండలంలో..

చింతలపాలెం మండలంలో సోమవారం బక్రీద్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు.



నేరేడుచర్ల : ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్

ఈ సందర్భంగా ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక నమాజ్ చేశారు. మతపెద్దలు, ముస్లింలు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల వ్యాప్తంగా గ్రామాల్లో సోమవారం ముస్లింలు బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చిలుకూరు, బేతవోలు, జెర్రిపోతులగూడెం, నారాయణపురం తదితర గ్రామాల్లోని ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలకు ప్రజాప్రతినిధులు, స్నేహితులు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

నడిగూడెం : మండల వ్యాప్తంగా సోమవారం ముస్లింలు బక్రీద్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంతో పాటు కీతవారిగూడెం తదితర గ్రామాల్లో ముస్లింలు బక్రీద్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రార్థనలు చేశారు. ఎస్ఐ ఈట సైదులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షేక్



గరిడేపల్లి : కీతవారిగూడెంలో బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎస్ఐ ఈట సైదులు

చాందిమియా, నాగులు, అదీప్‌పాష, దావూద్, నహీమ్, నాగులు, సైదా, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంతో పాటు చౌటపల్లి, రఘునాథపాలెం, పెదవీడు తదితర గ్రామాల్లో ముస్లింలు సోమవారం బక్రీద్‌వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో జహంగీర్, జమీర్, జమీల్, హఫీజ్‌ఖాన్, కరీమ్, కుతుబ్, రహీమ్,నన్నేసా, హసన్‌సా, తదితరులు పాల్గొన్నారు.

మునగాల : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో సోమవారం బక్రీద్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. మసీద్‌లు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల కేంద్రంలో ఈద్గా వద్ద మతగురువు మహ్మద్ బషీర్ పాల్గొన్నారు. బరాఖత్‌గూడెంలో సాజిద్ ఈద్గా చారిత్రాత్మక నేపథ్యం, ప్రాధాన్యత, ఖురాన్ గ్రంథంలోని అల్లా సందేశాలను ముస్లింలకు వివరించారు. పలు పార్టీల నాయకులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు.



చిలుకూరులో..



హుజూర్‌నగర్ : మత పెద్దకు శుభాకాంక్షలు తెలుపుతున్న ముస్లింలు



మఠంపల్లి : చౌటపల్లిలో..



కోదాడరూరల్ : వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు



మునగాలలో



గరిడేపల్లిలో..



మునగాల : మాధవరంలో..

జగదీశ్‌రెడ్డి అభిమానుల పాదయాత్ర పూర్తి

సూర్యాపేట : మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ శాసన సభ్యుడు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించడంతో యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామికి తమ మొక్కులు చెల్లించుకునేందుకు ఆయన అభిమానులు చేపట్టిన పాదయాత్ర సోమవారం ముగిసింది. యాదాద్రి ఆలయంలో మొక్కులు చెల్లించుకున్న అనంతరం వారు ఎర్రవెల్లిలో బీఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును, అలాగే మాజీ ఎంపీ సంతోష్‌బాబులను మర్యాదపూర్వకంగా కలిశారు.

వైభవంగా సత్యసాయి సామూహిక వ్రతాలు



శ్రీసాయిదత్తా ఆశ్రమంలో పూజలు చేస్తున్న భక్తులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని శ్రీసాయి దత్తాత్రమంలో సోమవారం సత్య సాయి సాముహిక వ్రతాలను భక్తులు భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణ పరిసరాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వ్రతాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్, ఉపాధ్యక్షులు ప్రతాఫ్, మట్టయ్య, సోమన్న, జానకిరాముడు, శ్రీనివాస్, జంగారావు తదితరులు పాల్గొన్నారు.